క్లుప్తంగా

విద్యార్థినికి సన్మానం

బడంగ్‌పేట్: ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన (డీఎల్‌బీవీపీ)లో సత్తాచాటి, మొదటిస్థానంలో నిలిచిన శ్రీగాయత్రి టెక్నో స్కూల్ 8వ తరగతి విద్యార్థిని నవ్యను స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. డీఈఓ సుశీందర్, ఇస్రో శాస్త్రవేత్త రఘునందన్, ట్రస్మా బాలాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు తదితరులు నవ్యకు జ్ఞాపిక అందజేసి అభినందించారు.

నూతన రేషన్ షాపు ప్రారంభం



రేషన్ షాపును ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

కందుకూరు: మండల పరిధిలోని ఆకులమైలారంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును శనివారం పీఏసీఎస్ చైర్మన్ డి చంద్రశేఖర్, సర్పంచ్ గొరిగె కలమ్మరాజు, ఎంపీటీసీ సభ్యురాలు అచ్చన పద్మపాండు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించిన అధికారులు కొత్తగా రేషన్ షాపు ఏర్పాటు చేయడం శుభపరిణామని పేర్కొన్నారు. దీన్ని లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల రాంరెడ్డి, మాజీ సర్పంచ్ డి నందీశ్వర్, మాజీ ఎంపీటీసీ గండు సురేష్, వార్డు సభ్యులు అచ్చన్న మల్లయ్య, గండు మహేందర్, అల్లం తిరుమల, వీరేశ్, బూచిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నందినేని సురేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పొన్న అంజయ్య, శంకర్ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవేందర్‌గౌడ్‌ను కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్



దేవేందర్‌గౌడ్‌తో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనగర్‌లో మాజీ మంత్రి తూళ్ల దేవేందర్‌గౌడ్‌ను శనివారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం వారు రాష్ట్ర రాజకీయలపై చర్చ జరిపినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో తూళ్ల విజయేందర్‌గౌడ్, ప్రేమ్‌దాస్, హరిచరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



విజేతలకు పట్టుచీర ప్రదానం చేస్తున్న మేయర్ దుర్గ, కార్పొరేటర్ విజయలక్ష్మి

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్‌లో కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సుమిత్ర ఎన్‌క్లేవ్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, బీఆర్‌ఎస్ నాయకుడు అర్కల కామేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఊరెళ్తున్నారా... సమాచారం ఇవ్వండి

వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ వెంకట్

హస్తినాపురం: సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్తున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వాలని వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ బి.వెంకట్ తెలిపారు. సమాచారం ఇస్తే తాము సంబంధిత కాలనీల్లో గస్తీని మరింత పెంచుతామని అన్నారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన ‘సాక్షి’తో మాట్లాడుతూ, పండుగకు గ్రామాలకు వెళ్లేవారు బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదును ఇంట్లో వదిలి వెళ్లకుండా బ్యాంకుల్లో భద్రపర్చుకోవాలని సీఐ సూచించారు. కాలనీల్లో అనుమానాస్పదంగా గుర్తుతెలియని వ్యక్తులు తచ్చాడుతూ కనిపిస్తే వెంటనే పోలీసులకు, 100 నంబర్‌కు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ప్రయాణ సమయంలో అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారం తీసుకోవద్దని, బస్టాప్‌లలో ఉన్న రద్దీని ఆసరా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రయాణికులు తమ బ్యాగులు, ఇతర విలువైన వస్తువులు ఎక్కడపడితే అక్కడ పెట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సీఐ వెంకట్ సూచించారు. వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎవరికి ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ సూచించారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యేనా?

అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్
- రాకపోకలకు అంతరాయం
- తరచూ ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు



తుక్కుగూడ శ్రీశైలం జాతీయ రహదారిపై పార్కింగ్ చేసిన వాహనాలు

తుక్కుగూడ: మున్సిపాలిటీలో ఇప్పట్లో ట్రాఫిక్ సమస్య పరిష్కారమయ్యేలా కనిపించడం లేదు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగా ఉండడంతో వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. దీంతో శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువ అవుతుంది. ఇక్కడ ట్రాఫిక్ పెరగడంతో ప్రమాదాల సంఖ్య కూడా ఎక్కువే. జాతీయ రహదారిపై వేగ నియంత్రణ, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. రోడ్డు దాటాలంటే పాదాచారులు భయాందోళనకు గురవుతున్నారు. దీనికి తోడు ఆటోలు, కార్లను ఎక్కాడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమవుతుంది.

రోడ్డు ప్రక్కనే పార్కింగ్..

శ్రీశైలం జాతీయ రహదారి ఒక్కో వైపు 25 అడుగల విస్తీర్ణంతో ఉంది. తుక్కుగూడలో రెండు కిలో మీటర్ల మేర వ్యాపార, వాణిజ్య సంస్థలు విస్తరించి ఉన్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు తమ వాహనాలను నడిరోడ్డుపై ఇష్టానుసారంగా పార్క్ చేస్తున్నారు. 25 అడుగుల వరకు ఉన్న ఈ రోడ్డులో 10 అడుగల వరకు వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతుంది. హోటల్స్, వైన్స్‌షాపుల ముందు ఈ పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.

సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో..

మున్సిపాలిటీ పరిధిలో శ్రీశైలం జాతీయ రహదారిపై రోజురోజుకు ట్రాఫిక్ పెరుగుతున్నా పోలీసులు, మున్సిపల్ శాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వాహనాల రద్దీ పెరగడం, వేగ నియంత్రణ లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారిపై ఒక్కచోట కూడా సిగ్నల్ వ్యవస్థ లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీశైలం జాతీయ రహదారి కావడంతో నిత్యం శ్రీశైల మల్లన్న దర్శనం కోసం శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, వండర్‌లా వినోదకేంద్రం, మంఖాల పారిశ్రామిక వాడ ఇలా అనేక చోట్లకు ఈ మార్గం నుంచే వందల సంఖ్యలో వాహనాలు వెళుతుంటాయి. దీంతో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు రావిర్యాలలో కబడ్డీ పోటీలు

తుక్కుగూడ: సంక్రాంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు (1998–99 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్) కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు శక్తి టీమ్ సభ్యులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ తాము ఈ పాఠశాలలో పదోతరగతి పూర్తి చేసుకొని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని చెప్పారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 17, వంకాయ 28, బెండ 40, పచ్చిమిర్చి 40, కాకర 38, బీర 35, క్యాబేజీ 16, ఫ్రెంచిబీన్స్ 40, క్యారెట్ 32, దొండ 23–28, చిక్కుడు 28–45, గోకర 45, బీట్‌రూట్ 19, క్యాప్సికం 50, ఆలు 19–25, దోస 23, సొర 11, పొట్ల 18, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 60. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

పండుగలు సంస్కృతికి ప్రతీక



షాద్‌నగర్: బహుమతులు ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: పండుగలు సంస్కృతికి ప్రతీకలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ హిందువుల పండుగల్లో అత్యంత ముఖ్యమైనది సంక్రాంతి అని అన్నారు. రైతులకు ఎంతో ఆనందాన్నిచ్చే పండగ అని అన్నారు. మహిళలు ఇళ్ల ముందు ముత్యాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టి పూజించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తు తరాల వారికి ఎంతో ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బాబర్‌ఖాన్, చెంది తిరుపతి రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, అగ్గనూరు బస్వం, రఘునాయక్, దాసకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన..

పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో నిర్మిస్తున్న బ్లాక్‌ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలన్నారు. సకాలంలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆయన సూచించారు.

ఆకాశంలో గాలిపటాల గలాటా!

- పతంగుల సంబురాలు షురూ
- దుకాణాల్లో కొలువు దీరిన వెరైటీ పతంగులు
- పోటా పోటీగా ఎగువేస్తూ యువకుల సందడి



గాలిపటాలకు మాంజా కొనుగోలు చేస్తున్న స్థానికులు

దిల్‌సుఖ్‌నగర్: అంబరాన్నంటే సంక్రాంతి సంబురాలు మొదలయ్యాయి. సంక్రాంతి నేపథ్యంలో చిన్నారులు, యువకులు పతంగులు కొనుగోలు, ఎగురవేయడంలో చేసి బిజీబిజీగా మారారు. మలక్‌పేట్‌జోన్ పరిధిలో ఉదయం నుంచే చిన్నారులు, యువకులు రంగు రంగుల గాలిపటాలను పోటాపోటీగా ఎగుర వేస్తూ సందడి చేస్తున్నారు. అపార్టుమెంట్లు, ఇళ్ల మిద్దెలపై నిలబడి కొందరు.. పార్కులు, ఖాళీ స్థలాల్లో మరికొందరు ఎగుర వేస్తున్నారు.

దుకాణాల్లో కొలువుదీరిన వెరైటీ గాలిపటాలు...

దిల్‌సుఖ్‌నగర్, ఆర్‌కేపురం, సరూర్‌నగర్, కొత్తపేట్, మలక్‌పేట , సైదాబాద్, మాదన్నపేట, ఐఎస్ సదన్, కొత్తపేట, ఓల్డ్‌మలక్‌పేట్, అక్బర్‌బాగ్ తదితర ప్రాంతాల్లోని పతంగుల కోసం ప్రత్యేక దుకాణాలు ఏర్పాట్లు చేశారు. రాజకీయ పార్టీల నాయకులు, సినిమా హీరోలు, స్పైడర్‌మెన్, గుడ్లగూబ, గద్ద, పులి బొమ్మలతో అందంగా ముద్రించిన గాలిపటాలను విక్రయిస్తున్నారు. వీటి ధర రూ.10 నుంచి రూ. 500 వరకు పలుకుతోంది.

◆ పతంగులు ఎగువేసేందుకు అతి ముఖ్యమైంది మాంజా(దారం). వివిధ రంగుల్లో రూపొందించిన మాంజాను షాపుల్లో విక్రయిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి...

◆ అపార్టుమెంట్ గోడలు, ఇళ్లపై గోడలు, పిట్టగోడలు లేని మిద్దెలపై గాలిపటాలు ఎగురవేయడం చాల ప్రమాదకరం.

◆ పతంగులకు చైనా మాంజా కాకుండా స్థానికంగా తయారు చేసిన నాణ్యమైన మాంజాను కట్టాలి.

◆ పార్కులు, మైదానాలు, ఖాళీ ప్రదేశాల్లో మాత్రమే పతంగులు ఎగురవేయాలి.

◆ చిన్న పిల్లలు గాలిపటాలు ఎగురవేసేటప్పుడు పెద్దలు వారిని గమనిస్తూ తగిన సూచనలు ఇవ్వాలి.

◆ గాలిపటాలు ఎగువేసేటప్పుడు వెనక్కి, ముందుకు చూస్తూ కదలాలి. చెర్క పట్టుకోవడానికి వేరొకరి సాయం తీసుకుంటే మంచిది.

◆ విద్యుత్ తీగలకు దగ్గరగా గాలిపటాలు ఎగురవేయరాదు. విద్యుత్ తీగలకు తాకిన పతంగులను సీకులు, కర్రలతో తీయరాదు. అలా చేస్తే ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

◆ మాంజా చాలా సున్నితంగా ఉండి చేయి తెగే ప్రమాదం ఉంది. కాబట్టి చేతికి గ్లౌజులు తొడుక్కోవడం లేదా కర్చీఫ్ లాంటిది కట్టుకోవడం మేలు.

◆ పతంగులు ఎగురుతున్న సందర్భంలో పక్షులు వాటికి తగిలి చనిపోయే ప్రమాదం కూడా ఉంది. కాబట్టి పక్షులకు దూరంగా ఎగురవేస్తే వాటిని కాపాడిన వారం అవుతాం.



పతంగులతో చిన్నారి

◆ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ప్రథమ చికిత్స చేసి సమీపంలోని ఆసుపత్రికి తరలించాలి.

ఇంటింటికీ అక్షితల పంపిణీ

షాబాద్: ఇంటింటికీ అయొధ్య రాముని అక్షింతలు స్వీకరించి శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలని కుర్వగూడ సర్పంచ్ సంధ్య మల్లిఖార్జున్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం కుర్వగూడ గ్రామంలో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం నుంచి భక్తులు ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించారు.

మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆనాడు శ్రీరాముడు ధర్మపోరాటం చేసి విజయం సాధించారని గుర్తు చేశారు. నిజజీవితంలో శ్రీరాముడిని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వనిత వెంకటేష్, మహేష్, రవీయాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



అక్షితలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సంధ్య, ఎంపీటీసీ వనిత వెంకటేశ్

మొయినాబాద్‌లో..

మొయినాబాద్: అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠ పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని సురంగల్‌లో అయోధ్య శ్రీరాముని అక్షింతలను ఇంటింటికీ అందజేశారు. గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, భాస్కరాచారి, సీతారాంరెడ్డి, మల్లేష్, గౌతంరెడ్డి, ప్రభుయాదవ్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: అక్షితలను తీసుకువస్తున్న వైస్ చైర్మన్ దుర్గయ్య

ఆమనగల్లు: శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు అందించిన అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఆమనగల్లు పట్టణంలోని 13వ వార్డు పరిధిలో మున్సిపల్ వైస్ చైర్మన్ దుర్గయ్య, కోఆప్షన్ సభ్యులు మేడిశెట్టి శ్రీధర్, ఆరవ వార్డు పరిధిలో కౌన్సిలర్ దివ్య ఆధ్వర్యంలో అక్షింతలను ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా 22న ప్రతి ఇంట్లో పండుగ జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానికులు జగన్, సత్యరాములు, నర్సింహ, సత్యనారాయణ, నాగభూషణం, రవి, శ్రీనివాసాచారి, శ్యాం, సుమతి, కృష్ణవేణి, హేమ, పుష్పమ్మ, చంద్రకళ, సంతోష, మంజుల, శ్రీదేవి, పల్లవి, లక్ష్మి, ధనమ్మ పాల్గొన్నారు.

అయోధ్య అక్షితల ఊరేగింపు

యాచారం: మండలంలోని మొండిగౌరెల్లి గ్రామంలో శనివారం అయోధ్య అక్షితలను ఊరేగించారు. గ్రామంలోని పలు కాలనీల్లో ఇంటింటికి అక్షితలు పంపిణీ చేశారు. గ్రామంలో అయోధ్య అక్షితల ఊరేగింపునకు ప్రజల్లో మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మమ్మ, గ్రామస్తులు యాదగిరిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనువాస్‌గుప్త, సందీప్‌రెడ్డి, బాల్‌రాజ్, మల్లేష్ పాల్గొన్నారు.

చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

ఎస్‌ఐ వీరబ్రహ్మం

మొయినాబాద్/చేవెళ్ల: పతంగుల దుకాణాల్లో చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ వీరబ్రహ్మం పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పతంగుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఎంకేపల్లి గ్రామంలోని ఓ షాపులో చైనా మాంజా విక్రయిస్తున్న యజమానిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా మాంజాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజాతో చిన్న పిల్లల చేతులు కోసుకపోతున్నాయని, పక్షులు, జంతువులకు ఈ మాంజాతో ప్రమాదాలు ఎదురవుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ వీరబ్రహ్మం హెచ్చరించారు.

వీరశైవ లింగాయత్ లింగబలిజ అధ్యక్షుడిగా అనిల్ కుమార్

కడ్తాల్: వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలానికి చెందిన మిర్యాణం అనిల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో, సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో బాధ్యత అప్పగించినందుకు, వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, సమస్యలు, హక్కులపై పోరాడుతానని పేర్కొన్నారు. నియమనిబంధనలకు లోబడి, వీరశైవ లింగాయత్ లింగబలిజ సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

కడ్తాల్: ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, ఉమ్మడి పాలమూర్ జిల్లా ముద్దుబిడ్డ, కేంద్ర మాజీ మంత్రి, దివంగత సూదిని జైపాల్‌రెడ్డి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై సీఎం రేవంత్‌రెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే, ఈనెల 16న హైదరాబాద్‌లోని నక్లెస్ రోడ్డులో జైపాల్‌రెడ్డి స్మృతి వనం వద్ద నిర్వహించనున్న జైపాల్‌రెడ్డి జయంతికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

17న మండల సర్వసభ్య సమావేశం

కడ్తాల్: ఈ నెల 17వ తేదీ బుధవారం కడ్తాల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న సర్వసభ్య సమావేశానికి మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధశాఖల అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో సభకు హాజరుకావాలని కోరారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

కడ్తాల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని ముద్వీన్ గ్రామంలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఎంపీఎల్(ముద్వీన్ ప్రిమియర్ లీగ్) క్రికెట్ టోర్నీ శనివారం ప్రారంభమైంది. టోర్నీలో మొత్తం 12 జట్లు, మూడు రోజుల పాటు ఆడుతారని ఎంపీఎల్ నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన జట్టుకు రూ.15 వేలు, షీల్డ్, రన్నరఫ్‌గా నిలిచిన జట్టుకు రూ. 10 వేలు, షీల్డ్‌లు అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు నరేశ్, సైదులు, బర్లరాములు, శంకరయ్య, స్వామి, వినోద్, కిట్టు, స్థానిక నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

ఆమనగల్లు: యువత, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు పాపిశెట్టి రాము అన్నారు. ఆమనగల్లులో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆమనగల్లు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించే ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం పాపిశెట్టి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ.. క్రీడాలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాకారులు టిల్లు యాదవ్, శివ, సూర్య, కొమ్ము ప్రసాద్, సైదులు, గణేశ్, నరేశ్, అశోక్, గోపి, కృష్ణనాయక్, మహేశ్, దేవేందర్, భాస్కర్, మల్లేశ్, రాజు పాల్గొన్నారు.



క్రికెట్‌ను ప్రారంభిస్తున్న నిర్వాహకులు

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

మంచాల: యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు, ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మంచాల మండలంలోని రంగాపూర్, ఆంబోత్ తండా, చీదేడ్ , ఆగాపల్లి గ్రామాల్లో నిర్వహించిన సంక్రాంతి క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. గ్రామాల్లో పండుగ దినాల్లో నిర్వహించే క్రీడలను సోదరభావంతో ఆడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై రవినాయక్, ఆయా గ్రామాల నాయకులు రమాకాంత్‌రెడ్డి , మల్ల చంద్రయ్య, రాజు, జంగయ్య ,కోటినాయక్, సంజీవ, సికిందర్‌రెడ్డి, నాగరాజు, జంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యకు పరిష్కారం



పైపులైన్ పనులను పరిశీలిస్తున్న కేశవరెడ్డి, తదితరులు

తలకొండపల్లి: మండలంలోని రామకృష్ణాపురం ఎస్సీకాలనీలోని ప్రజలు తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, సమస్యను శతాబ్ది టౌన్‌షిప్ ప్రొఫయిటర్ కాసు శ్రీనివాసురెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. శ్రీనివాసురెడ్డి తక్షణమే స్పందించి సొంత డబ్బులతో నల్లాలు, పైపులైన్ నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. వెంటనే పైప్‌లైన్ల నిర్మాణ పనులు చేపట్టాడు. శనివారం కేశవరెడ్డి పైపులైన్ పనులను పరిశీలించాడు. పనులు త్వరితగతిన పూర్తి చేసి, సంక్రాంతి పండుగకు తాగునీరు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, కాసు శ్రీనివాసురెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, వార్డు సభ్యులు అంజమ్మ, కృష్ణారెడ్డి, ప్రమిళ, భాస్కర్‌రెడ్డి, శివలింగం, కో ఆప్షన్ సభ్యుడు శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.